ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
శనివారం 13-12-2025 | పేజీలు: 16

## ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా పరిశీలకురాలు



2లో

# పల్లెల్లో హస్తం హవా



- సత్తా చాటిన కాంగ్రెస్ మద్దతు దారులు
- సింహ భాగం సర్పంచ్ స్థానాల్లో పాగా
- ద్వితీయ స్థానానికే పరిమితమైన బీఆర్ఎస్ అభ్యర్థులు
- పంచాయతీ ఎన్నికల్లో బోణీ కొట్టిన బీజేపీ

మొదటి విడుత పంచాయతీ ఎన్నికల్లో హస్తం పార్టీ మద్దతు తెలిపిన అభ్యర్థులు తమ సత్తా చాటారు. సింహ భా గం సర్పంచ్ స్థానాల్లో పాగా వేసి, హవా కొనసాగించా రు. తద్వారా పల్లెల్లో కాంగ్రెస్ పార్టీ గోడలు చెక్కు చె దరలేదనే సంకేతాన్ని ప్రతిపక్ష పార్టీలకు పంపారు. ఏ కంగా 53 స్థానాల్లో గెలుపొందడం ద్వారా కాంగ్రెస్ జెం డా ఎగుర వేశారు. మొదటి విడుత పంచాయతీ ఎన్ని కల్లో భాగంగా మంచిర్యాల నియోజక వర్గంలోని హాజీపూర్, లక్షెట్టిపేట, దండేపల్లితోపాటు ఖానాపూర్ నియోజకవర్గం, మంచిర్యాల జిల్లాలోని జన్నారం మండ లంలో ఈ నెల 11న ఎన్నికలు జరిగాయి. నాలుగు మం డలాల్లో మొత్తం 90 పంచాయతీల్లో ఎన్నికలు నిర్వహిం చేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. నామినేషన్ల ప్రక్రియ

2లో

## భవిత కేంద్రంలో అత్యాధునిక సదుపాయాలతో ఏఐ ల్యాబ్ ప్రారంభం



2లో

## విపత్తులపై అప్రమత్తతే జీవరక్షణ

అధికార యంత్రాంగం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలి

కేంద్ర విపత్తు నిర్వహణ అధికారి

10లో



# భవిత కేంద్రంలో అత్యాధునిక సదుపాయాలతో ఏఐ ల్యాబ్ ప్రారంభం




జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, బ్యూరో, డిసెంబ ర్ 13, (ప్రజా జ్యోతి):** ప్రత్యేక అవసరాలు గల పిల్లల నైపుణ్యాభివృద్ధికి కృత్రిమ మేధ ఆధారిత బోధన ఎంతో దోహదపడుతుందని జిల్లా కలె క్టర్ రాజర్షి షా తెలిపారు. శుక్రవారం డైట్ కళాశాల ఆవరణలోని భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల అభ్యాసన సామర్థ్యాల ను అభివృద్ధి చేయడానికి రూపొందించిన ఆధునిక యంత్రాలు, మౌలిక వసతులతో కూడిన ఏఐ ల్యాబ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఏఐ ల్యాబ్ ప్రారంభంతో పిల్లల కమ్యూనికేషన్, అభ్యాస నైపుణ్యాలు మరింత మెరుగుపడతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలు అన్ని రంగాల్లో రాణించేందుకు ఆధునిక సాంకేతిక వసతులు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. భవిత కేంద్రంలో ఏర్పాటు చేసిన ట్రెస్టిల్, కోబో టాబ్లెట్, %=దీణ% 2.0 సెల్, డిజిటల్ స్పీచ్ ట్రైనర్, గ్రూప్ హెయరింగ్ కిట్స్, %ూూాజ% కిట్స్, డిజిటల్ స్పీచ్ థెరపీ పరికరాలు, సహాయక సాఫ్ట్‌వేర్ ద్వారా పిల్లల్లో అభ్యాస, కమ్యూనికేషన్ సామర్థ్యాలు పెంపొందుతాయని తెలిపారు. ఉన్నత విద్య కోసం ఉట్నూర్‌లోని వికాసం పాఠశాలలో చేర్పించేందుకు చర్యలు తీసుకుంటామని, రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి నిధుల సమీకరణతో




పాటు బోధన సిబ్బంది నియామకానికి ప్రభుత్వానికి నివేదిస్తామని చెప్పారు. పెన్షన్, ఇతర సమస్యలు ఉంటే తెలియజేయాలని, వాటి పరిష్కారం కోసం జిల్లా యంత్రాంగం తక్షణ చర్యలు తీసుకుంటుందని భరోసా ఇచ్చారు. ప్రతి గర్భిణీ తప్పనిసరిగా టిఫా స్కానింగ్ చేయించుకోవాలని, వైద్య ఆరోగ్యశాఖ ద్వారా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్, నీతి ఆయోగ్ ప్రోగ్రామ్ అధికారి రాహుల్, కోఆర్డినేటర్ తిరుపతి, రిసోర్స్ పర్సన్లు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పల్లెల్లో హస్తం హవా...!

**మంచిర్యాల:** ముగిసే సరికి దండేపల్లి, జన్నారం మండలా ల్లో ఆరు పంచాయతీలు ఏకగ్రీవం కావడంతో పాటు దండేపల్లి మండలంలోని మూడు గ్రామాల్లో రి జర్వేష న్లు అనుకూలించక నామినేషన్లు దాఖలు కాలేదు. ఈ మూడు గ్రామాలతోపాటు ఏకగ్రీవం అయి న పంచాయతీలను మినహాయించి మిగతా 81 గ్రా మాల్లో ఎన్నికలు నిర్వహించారు. జిల్లాలోని నాలుగు గ్రామాల్లోని ఎన్నికలు జరిగిన 81 స్థానాల్లో కాంగ్రెస్ మద్దతు తెలిపిన అభ్యర్థులు సిం హభాగం స్థానాలను కైవసం చేసుకున్నారు. ఏకగ్రీవ మైన రెండు మండలాల్లోని ఐదు స్థానాలతో కలిపి మొ త్తం 53 స్థానాలను కాంగ్రెస్ పార్టీ తన ఖాతాలో వే సుకుంది. మిగిలిన స్థానాల్లో బీఆర్ఎస్ 16, బీజేపీ మ ద్దతుదారులు 9 స్థానాలో గెలుపొందారు. అలాగే మరో తొమ్మిది స్థానాలను స్వతంత్రులు తమ ఖాతాల్లో వేసు కున్నారు. బీజేపీ సాధించిన తొమ్మిది స్థానాల్లో ఐదు సీ ట్లు పార్టీ పరంగా నేరుగా మద్దతు తెలిపిన అభ్యర్థు లు కాగా, మిగతా నాలుగు స్థానాలు ఆ పార్టీ పరక్షం గా మద్దతిచ్చిన అభ్యర్థులు ఉన్నారు. పంచాయతీ ఎన్ని కల ప్రచారంలో కాంగ్రెస్ మినహా మిగతా పార్టీల్లో నుంచి ముఖ్య నాయకులు ప్రచారం చేసినప్పటికీ హస్తం పార్టీ అభ్యర్థుల దూకుడును అడ్డుకోలేకపోయారు. ఓ వైపు స్థానిక ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు కొంత కాలంగా అనా రోగ్యంతో నియోజక వర్గానికి దూరంగా ఉండటంతో కాంగ్రెస్ బలపరుస్తున్న అభ్యర్థుల్లో కొంత మేర అభద్ర తాభావం నెలకొంది. ఆ పార్టీ ద్వితీయ శ్రేణి నాయకులు కూడా పెద్దగా గ్రామాల్లో పర్యటించిన దాఖలాలు లేవు. మరోవైపు కేవలం ఎన్ని కల సమయంలోనే ఎమ్మెల్యే సతీమణి సురేఖ రెండు రోజుల పాటు గ్రామాల్లో పర్య టించారు. సురేఖ ప్రచారం చేయడంతో ఆ పార్టీ మద్ద తుతో బరిలోకి దిగిన అభ్యర్థుల్లో కొంత మనో ధైర్యం కలిగి అధిక సీట్లు సాధించడానికి కారణమైందనే టాక్ వినిపిస్తోంది. తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ద్వితీ య స్థానానికి పరితమై తన ఉనికిని చాటుకుంది. ఆ పార్టీ మద్దతుతో బరిలో దిగిన వారిలో 16 మంది స ర్పంచ్ పీఠాలను అధిరోహించారు. అసెంబ్లీ ఎన్నికలతో పోల్చితే పంచాయతీ ఎలక్షన్లలో బీఆర్ఎస్ కొంతమేర పుంజుకున్నట్లు కనిపిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో మంచి ర్యాల నియోజకవర్గంలో మూడో స్థానానికి పరిమిత మైన బీఆర్ఎస్... పంచాయతీ ఎన్నికల్లో మాత్రం ద్వితీ య స్థానానికి చేరుకుని, పరువు కాపాడుకుంది. పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ తాను మద్దతునిచ్చిన అభ్యర్థుల గెలుపుతో సర్పంచ్ స్థానాలను కైవసం చేసు కుని బోణీ కొట్టింది. మంచిర్యాల అసెంబ్లీ నియోజక వ ర్గంలో బీజేపీ మద్దతుతో పంచాయతీల్లో ప్రాతినిధ్యం వ హిస్తున్న సర్పంచ్‌లు ఇంతకాలం పాటు ఒక్కరు కూ డా లేకపోవడం గమనార్హం. తొలిసారిగా నియోజక వ ర్గంలో తొమ్మిది స్థానాల్లో తన అభ్యర్థులతో జెండా ఎ గుర వేసి తన ప్రాబల్యం చాటుకుంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గంలో ద్వితీయ స్థానంలో నిలిచి న బీజేపీ, ప్రస్తుత పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ స్థా నాలను గెలవడం ద్వారా సత్తా చాటడంతో ఆ పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. పార్టీ పదవులే త ప్ప....గ్రామాల్లో ప్రజా ప్రతినిధులే లేని పార్టీ పంచా యతీ ఎన్నికల్లో నేరుగా ఐదు స్థానాల్లో తన మద్దతు దారులు విజయం సాధించగా, పరోక్షంగా మరో నలు గురు సర్పంచ్‌లుగా ఎన్నికయ్యారు. అలాగే నాలుగు ఉప సర్పంచ్ స్థానాలను సైతం బీజేపీ తన ఖాతాలో వేసుకోవడం గమనార్హం.

## ఎనిమిది మండలాల్లో నిషేధా జ్ఞలు అమల్లోకి మద్యం దుకాణాలు మూసివేత

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబ ర్ 13,( ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లాలో గ్రామపం చాయతీ, రెండవ విడత ఎన్ని కలు డిసెంబర్ 14వ తేదీ (ఆది వారం) ఉదయం 7:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గం టల వరకు జరగనున్న నేప థ్యంలో ఎన్నికల నిర్వహణ సజావుగా సాగేందుకు కీలక ఆదేశాలు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. ఆదిలాబాద్ గ్రామీణం, మావల, బేలా, జైనథ్, సాత్నాల, భోరాజ్, తాంసీ, భీంపూర్ మండలాల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఈ రోజు సాయంత్రం 5:00 గంటలలోపు ప్రచారం ముగించారు. ప్రచారం ముగిసిన తరువాత బహిరంగ సభలు, ర్యాలీలు, మైక్ అనౌన్స్‌మెంట్లు, మోటార్‌షోలతో పాటు ఎటువంటి కార్యక్రమాలకు నిర్వహించకూడదని, కఠినంగా నిషేధ ఆజ్ఞలు అమలు పర్చడం జరుగుతుంది. ఎన్నికల ప్రశాంతత దృష్ట్యా, సంబంధిత ఎనిమిది మండలాల్లో %వావ.163 దీయీూా% ప్రకారం నిషేధాజ్ఞలు నేటి సాయంత్రం 5 గంటల నుంచి అమల్లోకి వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది ఒకచోట గుమిగూడడం నిషేధం. శాంతిభద్రతల విషయంలో ఎటువంటి రాజీ ఉండదని




హెచ్చరించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం ప్రచారం ముగిసిన వెంటనే, ఎనిమిది మండలాల్లోని మద్యం దుకాణాలు, బార్లు పూర్తిగా మూసివేయాలని ఆదేశాలు జారీ చేశామని కలెక్టర్ తెలిపారు. పోలింగ్, ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు ఈ ఆంక్షలు కొనసాగుతాయన్నారు. డిసెంబర్ 14న పోలింగ్ అనంతరం, అదే రోజు మధ్యాహ్నం తర్వాత మండల కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు జరగడంతో ఫలితాలు ప్రకటించబడతాయని తెలిపారు. ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాత వాతావరణంలో జరుగేందుకు అన్ని శాఖలు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశాయని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల నిబంధనలు గౌరవించి ప్రజలు సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## ఎన్నికల ఏర్పాట్లను పరిశీ లించిన జిల్లా పరిశీ లకురాలు

**సారంగాపూర్,డిసెంబర్ 12, ప్రజా జ్యోతి:** నిర్మల్ జిల్లా గ్రామపంచాయతీ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ ఐషా మస్రత్ ఖానమ్ ఐఏఎస్ సారంగాపూర్ మండల కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యయ పరిశీలకుడు అధ్యక్షతన నిర్వహించబడిన సమావేశంలో మండలంలోని గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులతో ఆమె పాల్గొన్నారు. అనంతరం సారంగాపూర్‌లోని డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్‌నీ వ్యవసాయ మార్కెట్ ను సందర్శించి, అక్కడి ఏర్పాట్లు, బ్యాలెట్ బాక్సుల లభ్యత వాటి పరిస్థితిని పరిశీలించారు. ధని గ్రామంలోని పోలింగ్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్శన సందర్భంగా మండల అధికారులు ఎంపీడీఓ లక్ష్మీకంతరావ్, తహసీల్దార్ సంధ్యారాణి ఎంపిఓ అజీజ్ ఖాన్ హాజరయ్యారు. నిర్మల్ జిల్లాలోని మొత్తం 7 మండలాలలో, సారంగాపూర్ మండలం సహా, ఫేజ్ గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ 14.12.2025 (ఆదివారం) న జరగనుంది.

# ఎన్నికల సామాగ్రి పంపిణీ ప్రణాళికబద్ధంగా పూర్తి చేయాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల ,12,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) :** 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఈ నెల 14వ తేదీన జరగనున్న 2వ విడత పోలింగ్ నిర్వహణ కొరకు ఎన్నికల సామాగ్రిని కేటాయించిన ప్రకారం ప్రణాళికాబద్ధంగా పంపిణీ పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని వేమనపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన 2వ విడత ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుమారస్వామి తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా జరిగేందుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఓటింగ్, కౌంటింగ్ కొరకు అవసరమైన సామాగ్రి పంపిణీ చేయడంతో పాటు ఎన్నికల అధికారులు, సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 13వ తేదీన అధికారులు నిర్దేశిత సమయానికి తమకు కేటాయించిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలలో రిపోర్టు చేయాలని, ఆయా పోలింగ్ కేంద్రాల వారిగా కేటాయించిన ఎన్నికల సామాగ్రి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. 2వ విడతలో భాగంగా ఈ నెల 14వ తేదీన జిల్లాలోని బెల్లంపల్లి, భీమిని, కన్నెపల్లి, నెన్నెల, కాసిపేట, తాండూర్, వేమనపల్లి మండలాలలో గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్, పోలింగ్ సిబ్బంది, సూక్ష్మ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించడం జరుగుతుందని, ఈ నెల 14వ తేదీన ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరుగుతుందని, మధ్యాహ్నం 2 గంటల నుంచి కౌంటింగ్ జరుగుతుందని తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరూ నిర్భయంగా, నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కు వినియోగించాలని, అధికారులు, మీడియా ప్రతినిధులు అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా పారదర్శకమైన ఎన్నికలు జరిగేలా అధికారులు తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి పాటుపడే కాంగ్రెస్ అభ్యర్థులనే గెలిపించండి



కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పిన్నింటి రఘునాథరెడ్డి .



**తాండూర్ డిసెంబర్ 12 ప్రజాజ్యోతి:** గ్రామాల అభివృద్ధికి పాటుపడే, గ్రామ అభ్యున్నతికి కట్టుబడి ఉండే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి కోరారు. శుక్రవారం మండలంలోని మాదారం ,మాదారం త్రీ ఇంక్లైన్ ,రాజీవ్ నగర్, అచలాపూర్ గ్రామపంచాయతీలో కాంగ్రెస్ అభ్యర్థుల తరఫున ఇంటింటి ప్రచారం నిర్వహించి, రోడ్ షో చేపట్టారు .ఈ సందర్భంగా మాదారం ఐ ఎన్ టి యు సి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 2014లో కాంగ్రెస్ ప్రభుత్వం మిగులు బడ్జెట్ తో రాష్ట్రాన్ని టిఆర్ఎస్ పార్టీకి అప్పగిస్తే ,కెసిఆర్ కుటుంబం రాష్ట్రాన్ని దోచుకొని తెలంగాణ రాష్ట్రంపై 8 లక్షల కోట్ల అప్పును చేసిందన్నారు. అయినప్పటికీ రేవంత్ రెడ్డి సర్కారు ఇచ్చిన హామీలను ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా నెరవేరుస్తూ ముందుకు సాగుతుందన్నారు. ప్రజా సంక్షేమానికి కట్టుబడి మహిళలకు ఉచిత బస్సు, ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత కరెంటు ,ఏకకాలంలో రైతులకు రుణమాఫీ ,500 రూపాయలకే గ్యాస్, రైతు భరోసా నిధుల విడుదల తోపాటు ప్రతి గ్రామంలో వాడవాడన సిసి రోడ్లతో పాటు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. గత పదేళ్ల పాలనకు, ఈ రెండేళ్ల అభివృద్ధికి తేడాను గమనించి అభివృద్ధి చేసిన కాంగ్రెస్ అభ్యర్థులకే ఎన్నికల్లో పట్టం కట్టాలన్నారు . ఓటమి భయంతోనే ప్రతిపక్ష బిజెపి బిఆర్ఎస్ లు కాంగ్రెస్ ప్రభుత్వం పై అసత్య ఆరోపణ చేస్తున్నాయన్నారు మాదారం ఓపెన్ కాస్ట్ అయితే గనక ప్రతి ఒక్కరికి పునరావాసం కల్పించడంతో పాటు నిరుద్యోగులకు ఉపాధి కల్పించేలా చొరవ తీసుకుంటామని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా అభ్యర్థులంతా కలిసి మాదారం గ్రామస్తులకు వాగ్దానం చేశారు గ్రామంలోని ప్రధాన సమస్య అయిన కోతుల సమస్యను పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామన్నారు కాంగ్రెస్ సర్పంచ్ తో పాటు వార్డు సభ్యులందరినీ గెలిపిస్తే గెలిచిన వెంటనే సొంత ఖర్చులతో కోతులను పట్టిస్తామని హామీ ఇచ్చారు ఒకవేళ హామీని నెరవేర్చుకొని పక్షంలో ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో ఓటు అడగబోమని స్పష్టం చేశారు ఆయా కార్యక్రమాల్లో డిసిసి ఉపాధ్యక్షుడు సూరం రవీందర్ రెడ్డి ఐఎన్టీయూసీ ఏరియా ఉపాధ్యాయులు పేరం శ్రీనివాస్ సింగల్ విండో వైస్ చైర్మన్ కడారి రత్నాకర్ రావు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గట్టు మురళీధర్ రావు సింగిల్ విండో మాజీ చైర్మన్ దామోదర్ రెడ్డి మాజీ సర్పంచ్ కాపర్తి సుభాష్ సర్పంచ్ అభ్యర్థులు పుట్ట శ్రీనివాస్ కృష్ణ పెళ్లి లక్ష్మీనారాయణ మామిడాల లలిత తదితరులు ఉన్నారు



# మాదారం గ్రామపంచాయతీలో టీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం వైస్ ప్రెసిడెంట్ శ్ మల్రాజ్ శ్రీనివాసరావు

**తాండూర్ డిసెంబర్ 12 ప్రజాజ్యోతి:** మాదారం గ్రామపంచాయతీలో టిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం వైస్ ప్రెసిడెంట్ శ్ మల్రాజ్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో యూనియన్ నాయకులు మాదారం టౌన్ షిప్ లో కార్మికులను మరియు కార్మిక కుటుంబాలను కలిసి బ్యాట్ గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ సెంట్రల్ కమిటీ నాయకులు ఆర్ శ్రీనివాస్ ఏరియా కార్యదర్శి మారిన వెంకటేష్ నాయకులు జూనియర్ తిరుపతి గొల్ల కృష్ణ రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# ఓయూ ఐక్య విద్యార్థి సంఘాల, బీసీ జేఏసీ ఆధ్వర్యంలో "హలో బీసీ- ఛలో ఢిల్లీ" పోస్టర్ల ఆవిష్కరణ

**మంచిర్యాల ,12,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) :** మంచిర్యాల జిల్లా కేంద్రంలో బీసీ విద్యార్థి సంఘాల జేఏసీ మరియు బీసీ జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ఐక్య విద్యార్థి సంఘాలు తలపెట్టిన " హలో బీసీ- ఛలో ఢిల్లీ" కార్యక్రమ పోస్టర్లను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి జేఏసీ మరియు బీసీ జేఏసీ ఒడ్డేపల్లి మనోహర్ మాట్లాడుతూ, శితకాల పార్లమెంట్ సమావేశాలు నడుస్తున్న సందర్భంగా బీసీ ప్రజలకి ఇచ్చిన హామీ మేరకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టి, తొమ్మిదో షెడ్యూల్ లో చేర్చాలని డిమాండ్ చేసారు. లేకపోతే తెలంగాణ లో ఉన్న విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 17,18,19,తేదీల్లో దేశంలో ఉన్న కేంద్రం మంత్రులకు , అన్ని రాష్ట్రాల పార్లమెంట్ సభ్యులకు, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న సబ్బండ వర్గాల ప్రజలచేత వినతిపత్రం ఇచ్చే కార్యక్రమాన్ని చపదతామని తెలిపారు . ఈ నెల 20 న జంతర్ మంతర్ వద్ద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ లకి చేస్తున్న అన్యాయం పట్ల నిరసన దీక్ష కార్యక్రమం చేయడం జరుగుతుందని, కావున ఈ కార్యక్రమానికి బీసీ ప్రజలు, మేధావులు, విద్యార్థులు, అందరు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి జేఏసీ %ాఖ% సల్మాన్, పురెళ్ల నీతిష్, నస్పూరి అఖిల్, జుమ్మిడి గోపాల్, సిధార్థ రామూర్తి తదితరులు పాల్గొన్నారు.





## బొక్కలగుట్ట సర్పంచ్ అభ్యర్థికి ఏమి జరిగినా పూర్తి బాధ్యత అధికార పార్టీ నాయకులదే

- బిఎస్పి పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్

**మంచిర్యాల ,12,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) :** బహుజన్ సమాజ్ పార్టీ మద్దతు ఇస్తున్న మంచిర్యాల జిల్లా చెన్నూర్ నియోజకవర్గం, మందమర్రి మండలం, బొక్కలగుట్ట గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి గజ్జి మల్లయ్యకు ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి అధికార పార్టీ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని, సర్పంచ్ అభ్యర్థి గజ్జి మల్లయ్య పై మానసికంగా గాని, భౌతికంగా గాని, దాడి జరిగే అవకాశం ఉందని శుక్రవారం బహుజన్ సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ సందేహం వ్యక్తం చేశారు .అయన పై ఏది జరిగినా పూర్తి బాధ్యత అధికార పార్టీ నాయకులదేనని హెచ్చరించారు. బహుజన్ సమాజ్ పార్టీ మద్దతు ఇస్తున్న బొక్కలగుట్ట సర్పంచ్ అభ్యర్థి గజ్జి మల్లయ్య కత్తెర గుర్తుపై ఓటు వేసి అత్యధిక భారీ మెజార్టీతో గెలిపిస్తే ఊరి అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తాడని అన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జ్ కదాసి రవీందర్, జిల్లా ఇంచార్జ్ దాగాం శ్రీనివాస్, ఇంచార్జ్ నాగుల కిరణ్ బాబు, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్, గజ్జి మల్లయ్య, బొక్కలగుట్ట గ్రామ ప్రజలు ,మద్దతుదారులు పాల్గొన్నారు.

## డిడిఎచ్ రెనోవా క్యాన్సర్ సెంటర్ సౌజన్యంతో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి క్యాన్సర్ అవగాహన శిబిరం

**మంచిర్యాల ,12,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) :** కోట్లాది ప్రజలను హరిస్తున్న మహమ్మారి "క్యాన్సర్ వ్యాధి"ప్రబలకుండా ఉండేందుకు, వచ్చిన వ్యాధిని త్వరగా గుర్తించి స్వస్థత చేకూరేందుకు ఈ నెల 15 ( సోమవారం) ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు "సుప్రభాత్ టౌన్ షిప్ వెంచర్ వన్ కమ్యూనిటీ హాల్ లో" సిద్దార్థ ఇంజనీరింగ్ కాలేజ్ వద్ద కొర్రెముల, పోచారం లో "దుర్గాబాయ్ దేశ్ ముఖ్ రెనోవా హాస్పిటల్" వారి ఆధ్వర్యంలో ప్రముఖ వైద్య నిపుణులచే "క్యాన్సర్ అవగాహన శిబిరం" నిర్వహిస్తున్నారు. కావున సింగరేణి విశ్రాంత ఉద్యోగ కుటుంబాలు , ఇతర ప్రజలు ఈ శిబిరంలో పాల్గొని క్యాన్సర్ నివారణ కై అందరూ పాటుపడుతూ, ఆరోగ్యం కాపాడుకోవాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్, డిడిఎచ్ క్యాన్సర్ సెంటర్ సీనియర్ అధికారి జోగు మనోజ్ కుమార్ ,సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు ఎం.రాజా నర్సు,బంగారి మల్లయ్య, సర్జిత్ సింగ్ లు తెలిపారు.



## ఈనెల 17న జరిగే మూడో విడత సర్పంచ్ ఎన్నికలకు ఎన్నికల సిబ్బంది సిద్ధం

- సర్పచ్ బరిలో 98 గ్రామపంచాయతీలకు 390 మంది అభ్యర్థులు
- వార్డ్ మెంబర్ల బరిలో 711 వార్డులకు 1905 అభ్యర్థులు

**మంచిర్యాల ,12,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) :** మంచిర్యాల జిల్లాలోని 5 మండలాల్లో అనగా భీమారం, చెన్నూర్, జైపూర్, కోటపల్లి, మందమర్రి మండలాల్లో మూడో విడత పోలింగ్ ఈనెల 17న జరుగనున్నది . సర్పంచ్,వార్డ్ సభ్యులకు పదవులకు పోటీ చేస్తున్న వివరాలు ఇలా ఉన్నాయి . సర్పంచ్ ఎన్నకల వివరాల ప్రకారం భీమారం మండలంలో 11 గ్రామపంచాయతీలు ఉండగా ఒక్కటి కూడా ఏకగ్రీవం కాకపోవడంతో మొత్తం 11 గ్రామపంచాయతీలకు 46 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. అదేవిధంగా చెన్నూర్ లో 30 గ్రామపంచాయతీలలో ఒక్క గ్రామ పంచాయతీ ఏకగ్రీవం కాగా, మిగిలిన 29 గ్రామపంచాయతీలకు 115 మంది అభ్యర్థులు రంగంలో ఉన్నారు. జైపూర్ మండలంలో 20 గ్రామపంచాయతీలలో ఒక్కటి కూడా ఏకగ్రీవం కాకపోవడంతో 20 గ్రామపంచాయతీలకు 81 మంది అభ్యర్థులు రంగంలో ఉన్నారు. కోటపల్లి మండలంలో 31 గ్రామపంచాయతీ ఉండగా రెండు చోట్ల ఏకగ్రీవం కాగ , మిగిలిన 29 గ్రామపంచాయతీలకు 110 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. మందమర్రి గ్రామపంచాయతీ పరిధిలో 10 గ్రామపంచాయతీలలో ఒక గ్రామపంచాయతీ ఏకగ్రీవం కాగా మిగిలిన 9 గ్రామపంచాయతీలకు 38 మంది పోటీ చేస్తున్నారు. ఓవరాల్ గా మొత్తం 102 గ్రామపంచాయతీలలో 4 గ్రామపంచాయతీలలో ఏక గ్రీవం కాగ మిగిలిన 98 గ్రామపంచాయతీలకు 390 మంది అభ్యర్థులు రంగంలో ఉన్నారు. ఇక వార్డ్ మెంబర్ ల ప్రకారం భీమారం మండలంలో 94 వార్డులు ఉండగా 3



చోట్ల నామినేషన్ వేయలేదు, 23 మంది ఏకగ్రీవం అయ్యారు ,దాంతో మిగిలిన 68 వార్డులకు 190 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. చెన్నూరు గ్రామపంచాయతీలో 244 వార్డు సభ్యులకు గాను 45 ఏకగ్రీవం అయ్యాయి. 199 వార్డు లకు 513 మంది రంగంలో ఉన్నారు. జైపూర్ మండలంలో 156 వార్డులు ఉండగా 6 ఏకగ్రీవం కాగ 180 వార్డులకు ఎన్నికలు జరుగుతుండగా 494 మంది పోటీలో ఉన్నారు. కోటపల్లి మండలంలో 258 వార్డు మెంబర్లకు గాను ఒకరు నామినేషన్ వేయలేదు, 58 ఏకగ్రీవం అయ్యాయి, దాంతో మిగిలిన 199 వార్డు సభ్యులకు గాను 522 మంది పోటీలో ఉన్నారు. ఇక మందమర్రి మండలంలో 86 మంది వార్డు సభ్యులకు గాను ఒకరు నామినేషన్ వేయలేదు, 21 వార్డులు ఏకగ్రీవం అయ్యాయి, మిగిలిన 65 వార్డులకు 156 మంది అభ్యర్థులు పోటీల్లో ఉన్నారు. ఓవరాల్ గా చూస్తే మొత్తం 868 వార్డులకు గాను నాలుగు చోట్ల నామినేషన్ దాఖలు కాలేదు, 153 మంది ఏకగ్రీవంగా కాగా, 711 వార్డులకు 1905 అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. మూడో విడత అనగా చివరి విడత స్థానిక ఎన్నికలకు కూడా జిల్లా ఎన్నికల అధికార యంత్రాంగం జిల్లా ఎన్నికల అధికారి కుమార్ దీపక్ ఆదేశాల మేరకు ఆయన పర్యవేక్షణలో ఎన్నికలను నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నారు.

## బీసీ హక్కుల కోసం పోరాడుదాం ... కచ్చితంగా బీసీ రిజర్వేషన్లు సాధించి తీరుతాం

**మంచిర్యాల ,12,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) :** బీసీ హక్కుల కోసం పోరాడుదామని, కచ్చితంగా బీసీ రిజర్వేషన్లు సాధించి తీరుతామని దీని కోసం ఎవరు కూడా ప్రాణత్యాగాలు, ఆత్మ త్యాగాలను చేసే అవసరం లేదని మంచిర్యాల జిల్లా బీసీ విద్యార్థి జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని వివేక వర్ధిని డిగ్రీ కళాశాలలో శు క్రవారం బీసీ విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో నిర్వాహకులు బీసీ విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు చేరాల వంశీ ,బీసీ సమాజ్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు నరెడ్ల శ్రీనివాస్ ,పిడిఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు తోట రాజేష్ పటేల్ లు సమావేశాన్ని నిర్వహించారు . బీసీ హక్కుల కోసం అమరుడైన సాయి ఈశ్వర చారి ఆశయసాధన సభ తో పాటు విద్యార్థి సంఘాలు,కుల సంఘాలు,రాజకీయ పార్టీల మరియు కవులు,కళాకారులు,స్వచ్ఛంద సేవా సంస్థల రౌండ్ టేబుల్ సమావేశంను విజయవంతం నిర్వహించారు .ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రాబోయే శీతకాల పార్లమెంట్ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం బీసీల బిల్లును ప్రవేశపెట్టి,రాజ్యాంగం సవరణ ద్వారా 9 వ షెడ్యూల్ బీసీ రిజర్వేషన్లు చేర్చాలని, అది జరగని ఎడల ప్రతి పక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ పార్లమెంటులో ప్రవేట్ బిల్లుగా బీసీ రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టాలన్నారు . ప్రభుత్వం విడుదల చేసే నోటిఫికేషన్లలో బీసీలకు 42 శాతం శాతం రిజర్వేషన్ల ప్రకారమే విడుదల చేయాలని, లేని పక్షంలో బీసీ మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యే, ఎంఎల్సీలు రాజీనామా చేసి బీసీ ఉద్యమంలోకి రావాలని లేని పక్షంలో బీసీ విద్యార్థుగా,యువకులుగా వాళ్ల ఇండ్లను ముట్టడి చేసి



నిరసనలకు దిగుతామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమనికి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పల్లె భూమేష్, బీసీ ఉద్యమ కారులు డా.. చుంచు రాజుకిరణ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ఉదారి చంద్ర మోహన్ గౌడ్,రంగు రాజేశం,టిఆర్పి మహేష్ వర్మ, టి బి ఎస్ ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జాగీరి రాజేష్, సంచార జాతుల నాయకులు వైద్య భాస్కర్,జాతీయ బీసీ హక్కుల సంఘం అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్,కార్మిక సంఘం నాయకులు పాషా, ఎమార్పీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుందిళ్ల మల్లేష్, టి బి ఎస్ ఎఫ్ గౌరవ అధ్యక్షుడు వేముల కిరణ్, టివియువి జిల్లా కార్యదర్శి అంకం సాగర్,నిరుద్యోగ జేఏసీ మహేష్, బీసీ ఉద్యమ నాయకులు చిరంజీవి, దినకర్, దీపక్,శివ తేజ, సాయి కుమార్,శరత్ చంద్ర,కొండపాక శంకర్,తాళ్ల హరీష్ గౌడ్,నాగవల్లి వినోద్, మాటేటి నవీన్,సంఘం అజయ్,అశోక్ వేముల, వేల్పూరి మహేష్,సాయి గౌడ్,రెడ్డిపెల్లి సాయికుమార్ , విద్యార్థులు, పాల్గొన్నారు.

# మంచిర్యాల జిల్లాలో పారదర్శకంగా ,ప్రశాంతంగా జరిగిన మొదటి దశ ఎన్నికలు

**నాలుగు మండలాల్లో ఓటింగ్ శాతం 80.04**



**మంచిర్యాల ,12,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) :** మంచిర్యాల జిల్లాలో గురువారం జరిగిన మొదటి విడత సర్పంచ్ ,వార్డ్ మెంబర్ ల ఎన్నికలు పారదర్శకంగా ,ప్రశాంతంగా జరిగాయి . దాంతో జిల్లా ఎన్నికల అధికారులు సంతోషం వ్యక్తం చేశారు .జిల్లాలో 80.04 శాతం ఓటింగ్ జరిగిందని, జిల్లాలో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా పారదర్శకమైన ఎన్నికలు నిర్వహించడం జరిగిందని జిల్లా ఎన్నికల దికారి కుమార్ దీపక్ తెలిపారు. మంచిర్యాల జిల్లాలో మొదటి విడతగా గురువారం జరిగిన నాలుగు మండలాలు అనగా దండేపల్లి, హాజీపూర్, జన్నారం, లక్షెట్టిపేట ల ప్రాంతాల్లో జరిగిన సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు సంబంధించి ఎన్నికల యంత్రాంగం జిల్లా ఎన్నికల అధికారి కుమార్ దీపక్ పర్యవేక్షణలో సక్రమంగా అన్ని ఏర్పాట్లను చేసి ఒకే అనిపించారు . అలాగే పోలీసు యంత్రాంగం కూడా రామగుండము పోలీసు కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాలతో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా శాంతి భద్రతల అంశాల్లో అన్ని చర్యలు తీసుకున్నారు.

**మండలాల వారిగా పోలింగ్ శాతం వివరాలు ....**

నేడు జరిగిన మొదటి విడత సర్పంచ్ ,వార్డ్ మెంబర్ ల నాలుగు మండలాలు అనగా దండేపల్లి, హాజీపూర్, జన్నారం, లక్షెట్టిపేట లో పోలింగ్ శాతం వివరాలను జిల్లా అన్నికల అధికారి కుమార్ దీపక్ విడుదల చేశారు . వివరాల ప్రకారం దండేపల్లి మండలంలో పురుషులు ,మహిళలు కలిసి 27,362 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు .ఈ మండలం లో ఓవరాల్ గా 79.98 ఓటు శాతం జరిగింది . అదేవిధంగా హాజీపూర్ మండలంలో పురుషులు ,మహిళలు కలిసి 14,420 మంది ఓటు హక్కును వినియోగించుకోగా ఈ మండలం లో ఓవరాల్ గా 85.05 ఓటు శాతం జరిగింది . అదేవిధంగా జన్నారం మండలంలో పురుషులు ,మహిళలు కలిసి 33,257 మంది ఓటు హక్కును వినియో గించుకొగా, మండలం మొత్తం లో ఓవరాల్ గా 75.80 ఓటు శాతం నమోదు అయింది . ఇక లక్షెట్టిపేట మండలంలో పురుషులు ,మహిళలు కలిసి 20,771 మంది ఓటు హక్కును వినియోగించుకోగా ఈ మండలం లో ఓవరాల్ గా 82.34 ఓటు శాతం జరిగినట్లు తెలిపారు మొత్తం ఈ నాలుగు మండలాలకు కలిపి పోలైన ఓట్లు 95,810 కాగా ఇందులో పురుషుల ఓట్ల శాతం 77.48, మహిళల ఓట్ల శాతం 82.48, ఇతరుల ఓట్ల శాతం 33.33 కలిపి ఓవరాల్ గా నాలుగు మండలాల్లో 80.04 శాతం ఓటింగు జరిగింది .

# టేకుమట్లలో బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం

**భాస్కర్ల శ్రీకాంత్ విజయానికి బాల్క సుమన్ ప్రచారం**



**జైపూర్: డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి):** జైపూర్ మండలంలోని టేకుమట్ల గ్రామంలో ఎన్నికల వేడి పెరిగింది. గ్రామ సర్పంచ్ పదవికి బీఆర్ఎస్ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థి భాస్కర్ల శ్రీకాంత్ విజయం కోసం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సీనియర్ నేత బాల్క సుమన్ గురువారం గ్రామంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.గ్రామంలో ఇంటింటా తిరుగుతూ, ప్రజలతో ముఖాముఖి మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో బీఆర్ఎస్ పాలనలో జరిగిన పనులను బాల్క సుమన్ వివరించారు, టేకుమట్ల గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందని నమ్మకం వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధికి నిధుల సమీకరణ, పథకాల అమలు, మౌలిక వసతుల విస్తరణఇవి బీఆర్ఎస్ పాలనలోనే సాధ్యమవుతాయని చెప్పారు.ప్రచారంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొని టిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి విజయానికి తమ మద్దతును తెలియజేశారు. గ్రామంలో యువత, మహిళలు, వృద్ధులు పెద్ద సంఖ్యలో ప్రత్యక్షమై బీఆర్ఎస్ అభ్యర్థి శ్రీకాంత్‌కు మద్దతు ప్రకటించారు.టేకుమట్లలో ఎన్నికల రోజున గులాబీ జెండా ఎగరవేయడం ఖాయమనే బాల్క సుమన్ తెలిపారు.

# సవర్ ఖేడ గ్రామ సర్పంచ్‌గా కావుడే దత్తు ఘన విజయం



**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 12 ప్రజా జ్యోతి:** కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కెరమేరి మండలం సవర్ ఖేడ గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో కావుడే దత్తు విజయ పతాకాన్ని ఎగురవేశారు. గ్రామంలో ఉత్సాహభరితంగా జరిగిన ఎన్నికల్లో ప్రజలు ఆయనకు విశేషమైన మద్దతు తెలిపారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే గ్రామం ఆనందోత్సాహాలతో మార్మోగింది. తరువాత జరిగిన గ్రామ పంచాయతీ సమావేశంలో వార్డు సభ్యులు ఏకగ్రీవ నిర్ణయంతో దేవవ్ రావును ఉప సర్పంచ్‌గా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ కావుడే దత్తును గ్రామ ప్రజలు అభినందించారు. ఈ సందర్భం గా కావుడే దత్తు మాట్లాడుతూ, "నాపై నమ్మకం ఉంచి గెలిపించిన గ్రామ ప్రజలందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. గ్రామంలో ఏ సమస్య ఉన్నా పరిష్కారం కోసం ముందుండి పనిచేస్తాను. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి పనులు వేగంగా చేపడతాం" అని తెలిపారు. అలాగే, గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి, తాగునీరు, రహదారులు, విద్యుత్ సమస్యలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేస్తానని సర్పంచ్ హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలు తమ కొత్త సర్పంచ్ నుంచి మంచి మార్పులకు, అభివృద్ధికి ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



# ఎన్నికల నిర్వహణపై అవగాహన సదస్సు

**జైపూర్: డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి):** జైపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం 2వ సాధారణ స్థానిక సంస్థల ఎన్నికలు%-%2025 సందర్భంగా సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల స్టేజ్%-%2 అవగాహన సదస్సు నిర్వహించారు.సదస్సుకు హాజరైన శిక్షకుడు లక్ష్మీనారాయణ ప్రీసైడింగ్ అధికారులు, పోలింగ్ అధికారులు, జోనల్ అధికారులకు బ్యాలెట్ బాక్సుల వినియోగం, పోలింగ్ కేంద్రాల నిర్వహణ, ఓటింగ్ విధానాలు వంటి అంశాలపై పూర్తి వివరాలు తెలిపారు. పోలింగ్ రోజున పాటించాల్సిన నియమాలు, ఫారంల వినియోగం, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలపై కూడా సూచనలు తెలియజేశారు,ఈ కార్యక్రమానికి ఎంపీడీఓ జి. సత్యనారాయణ, తహసీల్దార్ వనజ రెడ్డి, ఆర్ డబ్ల్యూ ఎస్ డి ఈ విద్యాసాగర్, ఎంపీవో శ్రీపతి బాపురావు,ఎం ఈ ఓ బి. శ్రీనివాస్ సహా పలువురు సిబ్బంది హాజరయ్యారు.ఎన్నికలను ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధతను పూర్తిచేసినట్లు తెలిపారు.

# జిల్లా ప్రజలకు అందుబాటులో పోర్టబుల్ ఎక్స్ రే మిషన్

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, 12,డిసెంబర్ (ప్రజాజ్యోతి):** జిల్లాలోని క్షయ వ్యాధిగ్రస్తులకు, ప్రజలకు కేంద్ర క్షయ నియంత్రణ విభాగం, రాష్ట్ర వైద్య-ఆరోగ్యశాఖ క్షయ నియంత్రణ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో పోర్టబుల్ ఎక్స్ రే మిషన్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్ లో జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా. ఎస్.అనిత, ప్రోగ్రాం అధికారి డా.సుధాకర్ నాయక్ లతో కలిసి పోర్టబుల్ ఎక్స్ రే మిషన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా ప్రజల సౌకర్యార్థం 23 లక్షలతో పోర్టబుల్ ఎక్స్ రే మిషన్ అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఈ నెల 21 నుంచి జిల్లాలో సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో మారుమూల గ్రామాలలోని 1 లక్షా 76 మందికి పరీక్షలు నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని, ఈ పరికరాన్ని ఎ.ఐ.కు అనుసంధానం చేయడం జరిగిందని, పరీక్ష రిపోర్టును రోగికి, సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులకు, వైద్య నిపుణులకు పంపించడం జరుగుతుందన్నా రు. 60 ఏళ్ల కు పైబడిన వారికి, రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్న వారికి, బరువు తక్కువగా ఉన్న వారికి, క్షయ వ్యాధిగ్రస్తుల కుటుంబ సభ్యులకు, హెచ్.ఐ.వి. ఎయిడ్స్ రోగులకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు వ్యయ ప్రయాసను తగ్గించడంతో పాటు రోగులకు వైద్య సేవలు చేరువలో అందించడం జరుగుతుందని, ఈ మిషన్ తో పాటు ఒక సాంకేతిక నిపుణుడు, ఒక సూపర్వైజర్ అందుబాటులో ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సమన్వయకర్త సురేందర్, డి.పి.ఓ. ప్రశాంతి లు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో వందన ప్రచారం జోరు





**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 12 ప్రజా జ్యోతి:** సాలేగూడా గ్రామపంచాయతీ భాగ్యనగర్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం ముమ్మరంగా కొనసాగుతోంది. సర్పంచ్ పదవికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుమరం వందన తరఫున నిర్వహించిన ప్రచారంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చరణ్ పాల్గొన్నారు. ప్రచార బృందంలో పార్టీ సీనియర్ నాయకుడు రాము, ఆసిఫాబాద్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఉడుతల కిరణ్ కుమార్ సహా స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుంటూ, గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ అభ్యర్థి వందనను గెలిపించాలని నాయకులు ప్రజలను కోరారు. గ్రామ అభివృద్ధి, పారదర్శక పాలన, మౌలిక వసతుల మెరుగుదల, ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని వారు తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థి విజయంతో గ్రామంలో సుస్థిర అభివృద్ధికి నాంది పడుతుందని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రచార కార్యక్రమంలో గ్రామస్థులు ఆసక్తిగా పాల్గొన్నారు.

# ప్రస్తుత జాతీయ సంక్షోభాలపై పార్లమెంట్ లో చర్చ అవసరం, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ



**మంచిర్యాల, 12,డిసెంబర్ ( ప్రజా జ్యోతి ):** దేశం ప్రస్తుతం తీవ్ర అస్థిర పరిస్థితులను ఎదుర్కొంటు న్నప్పటికీ, ప్రజలకు నేరుగా ప్రభావం చూపే అంశాలు పార్లమెంట్‌లో చర్చకు రాకపోవడం విచారకరమని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు.ఎంపీ శుక్రవారం మాట్లాడుతూ, డీజీసీఏ కొత్త నిబంధనలు అమల్లోకి వచ్చిన రెండు సంవత్సరాలు అవుతున్నా, ఇండిగో మాత్రం వాటిని నిర్లక్ష్యం చేసిందని, ప్రయాణికుల భద్రతకు సంబంధించిన ఈ అంశంపై చర్చ తప్పనిసరన్నారు. అలాగే, ఢిల్లీలో కాలుష్యం 500కి పైగా ఏ. క్యూ ఐ చేరి ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడుతుండగా, దీనిపై కూడా ప్రభుత్వం మౌనం వహిస్తున్నదని విమర్శించారు. దేశ ఆర్థిక వ్యవస్థపై మాట్లాడుతూ, రూపాయి విలువ పడిపోవడం ఆందోళనకరమైన విషయం అని. రూపాయి ఐసీయూ లో ఉన్నట్టువుందన్నారు. నిరుద్యోగం పెరిగిందని,మోడీ ప్రభుత్వం హామీ ఇచ్చిన సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఎక్కడ అని ప్రశ్నించారు.పార్లమెంట్‌లో చర్చించాల్సిన అసలు సమస్యలను పక్కన పెట్టి, 150 సంవత్సరాల క్రితం అంశాలపై చర్చ జరగడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని ఎంపీ అన్నారు. రాహుల్ గాంధీ అడిగిన ప్రశ్నలకు హోంమంత్రి సమాధానం ఇవ్వకుండా దారి మళ్లించడాన్ని కూడా ఆయన విమర్శించారు. ఎన్నికల కమిషనర్ ఎంపికలో ప్రధాన న్యాయమూర్తిని ఎందుకు తొలగించారని, న్యాయవ్య వస్థపై గౌరవం ఎందుకు చూపడం లేదని ప్రశ్నించారు. ఈ విషయాలను ప్రభుత్వం వ్యక్తిగతంగా కాకుండా దేశ ప్రయోజనంగా తీసుకొని చర్చకు రావాలని ఎంపీ వంశీకృష్ణ అన్నారు.

# అడా గ్రామ అభివృద్ధే నా లక్ష్యం ఆశీ ర్వదించండి, గెలిపించండి: భూత కవిత

**ఆసిఫాబాద్ టౌన్, డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి):** ఆసిఫాబాద్ మండలంలోని అడా గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి భూత కవిత పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. గ్రామ ప్రజల ఆశీస్సులతో తన ప్రయాణం ముందుకు సాగుతుందని ఆమె నమ్ముతున్నట్లు తెలిపింది. సర్పంచ్ అభ్యర్థిగా రంగంలోకి దిగిన భూత కవిత, తన గుర్తు కత్తెరకు ఓటు వేసి గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. గ్రామ అభివృద్ధి తనకు ఎంతో ప్రాధాన్యమని పేర్కొన్న ఆమె, “అడా గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తాను. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్య పరిష్కారానికి అందుబాటులో ఉంటాను. రహదారులు, తాగునీటి సౌకర్యం, శానిటేషన్, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తాను” అని అన్నారు. గ్రామంలో తక్షణమే పరిష్కారం కావాల్సిన సమస్యలను గుర్తించి వాటి కోసం అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నానని భూత కవిత స్పష్టం చేశారు. “గ్రామ ప్రజలు నన్ను నెం.2 గుర్తుపై విశ్వాసంతో ఓటు వేసి గెలిపిస్తే, నిరంతరం గ్రామంలోనే ఉండి ప్రజలకు అవసరమైన సేవలను అందిస్తాను. నాపై మీరు చూపే నమ్మకాన్ని సేవల రూపంలో తిరిగి చెల్లిస్తాను” అని ఆమె హామీ ఇచ్చారు. అడా గ్రామ అభివృద్ధి కోసం తన సేవలను అంకితం చేస్తానని భూత కవిత పునరుద్ఘాటించడంతో గ్రామ ప్రజల్లో ఎన్నికలపై ఆసక్తి పెరిగింది.





# సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో మూడు గ్రామాల్లో పోలీసుల కవాతు

**జైపూర్, డిసెంబర్ 12: (ప్రజా జ్యోతి):** సర్పంచ్ ఎన్నికలు శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు జైపూర్ పోలీసులు శాంతిభద్రత చర్యలను వేగవంతం చేశారు. శుక్రవారం రోజున జిల్లా డిసిపి, భాస్కర్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, ఆధ్వర్యంలో కిష్టాపూర్, ఇందారం, శెట్టిపల్లి గ్రామాల్లో భారీ పోలీసు బలగాలతో కవాతు నిర్వహించారు. కవాతుకు జైపూర్ సీఐ నవీన్‌కుమార్ నాయకత్వం వహిస్తూ మాట్లాడారు, ఈ నెల 17న జరగబోయే సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ భయభ్రాంతులకు గురికాకుండా, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. చట్టాన్ని అతిక్రమించే ఎవరికైనా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఎన్నికల సమయంలో శాంతిభద్రత పరిరక్షణలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని, గ్రామాల్లో ఎలాంటి ఉద్రిక్తతలకు తావు ఇవ్వకుండా పోలీసులు పగలు రాత్రి పహారా నిర్వహిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎస్సై శ్రీధర్, పోలీస్ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రెండో విడత జీపీ ఎన్నికలకు 862 మంది పోలీసులతో బందోబస్తు



**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 12 ప్రజా జ్యోతి:** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో డిసెంబర్ 14న జరగనున్న రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల కోసం పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ నితిక పంత్ తెలిపారు. బెజ్జూర్, చింతలమానేపల్లి, దహేగాం, కౌటాల, పెంచికల్పేట్, సిర్పూర్(టి) మండలాల్లో 113 సర్పంచ్, 992 వార్డు స్థానాలకు పోలింగ్ జరగనుంది. 665 మంది పోలీసులు, 197 మంది ఇతర శాఖల సిబ్బందితో సహా మొత్తం 862 మందితో బందోబస్తు నిర్వహిస్తున్నారు. శుక్రవారం సాయంత్రం 5 గంటల నుంచి సైలెంట్ పీరియడ్, 163 బీఎన్ఎస్ అమలులో ఉంటాయి. మద్యం షాపులు మూసివేత, ర్యాలీలకు నిషేధం విధించారు. ప్రజలు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.



## ఘనంగా భయ్యా సాహెబ్ యశ్వంత్ రావ్ అంబేద్కర్ జయంతి

**వాంకిడి, డిసెంబర్ 12( ప్రజా జ్యోతి ):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తనయుడు, భారత న్యాయ శాఖ మంత్రి, విద్యావేత్త సామాజిక కార్యకర్త ,డాక్టర్ భయ్యా సాహెబ్ అంబేద్కర్ 113వ జయంతి వేడుకలను శుక్రవారం వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్,గౌరవ అధ్యక్షులు సీనియర్ నాయకులు,జయరాం ఉప్రే మాట్లాడుతూ బహుముఖ ప్రజ్ఞాశాలి,పత్రిక సంపాదకులుగా ఉన్నా, తన జీవితాంతం బౌద్ధ మత వ్యాప్తి కోసం ఉద్యమం చేశారని అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్థాపించిన ముక్నాయక్ దినపత్రిక ను ముందుంది నిర్వహించారని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి విజయ ఉప్రె కార్యదర్శి రోషన్ రాజా అధ్యక్షులు శ్యామ్ లహుజి దుర్గే, రాజేశ్వర్ ఉప్రే,నాయకులు విట్టల్ ,శ్రీనివాస్,రమేష్ ఇంద్రజిత్, ప్రతాప్, మనోజ్, సురేష్ ,తిరుపతి, స్వాగత్ పాల్గొన్నారు

## సరండి గ్రామపంచాయతీ సర్పంచ్ మొహార్లే బాపూజీ విజయం



**వాంకిడి, డిసెంబర్12 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం సరండి గ్రామపంచాయతీ సర్పంచ్ గా మొహార్లే బాపూజీ ఘన విజయం కైవసం చేసుకున్నారు. ఆయన గెలుపుతో గ్రామంలో డీజే పాటలతో సందడి నెలకొంది. గెలుపొందిన సర్పంచ్ కు గ్రామస్తులు స్వాగతం పలికారు. పూలమాలలు వేసి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ప్రత్యర్థి పై 18 ఓట్ల తేడాతో విజయాన్ని బాపూజీ సొంతం చేసుకున్నారు. అతను గెలుస్తాడా... అన్నవారే అతనే గెలిచాడు.. అన్న పదానికి బాపూజీ.. నెగ్గాడు...ఇప్పుడు తన పేరే వినబడుతుంది.. సరండి గ్రామపంచాయతీ సర్పంచ్ బాపూజీ అని ఇది కదా గెలుపంటే నమ్మిన వారిని గుండెకు అత్తుకుని నేనున్నానంటూ నవ్వుతూ పాలకరిస్తాడు... అన్న అంటే... ఆదరించి అడగకుండానే సహాయం చేస్తాడు అందుకే ఆయనకు ప్రజలు సర్పంచ్ పదవికి కట్టబెట్టారు. అధరని బెదరిని నైజం నువ్వు గెలువవు అన్నవారితోనే గెలిచాడు అనే పదాన్ని సరికొత్తక్రియేట్ చేసిన మహా నాయకుడు దేనికి తగ్గని ధైర్య శైలి...అస్సలు వెనకడుగు వెయ్యని ఉదయించే సూర్యుడీలా నిప్పు రవ్వలా నిలబడి కొట్లాడి గ్రామజనం గుండెల్లో నిలిచిన బాపుజీ... సరండి గ్రామపంచాయతీ సర్పంచ్ గా పేరుని సంపాదించుకున్నాడు. ఈ సరండి గ్రామపంచాయతీ సర్పంచ్ గా మొహార్లే బాపూజీ విజయానికి ప్రజలు నీరాజనాలు పలికారు. బాపూజీ విజయాన్ని ఆనందోత్సాహాలతో యువకులు ఊరెత్తించారు.

# ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు వెడ్మ భోజ్జు పటేల్

**సారంగాపూర్, డిసెంబర్ 12,ప్రజా జ్యోతి:** గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారంలో డిసిసి అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ ,మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల్ చారి,మాజీ డిసిసి కూచాడి శ్రీహరి రావు,టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఎంబడి రాజేశ్వర్. మాజీ జడ్పీ ఫోరమ్ అద్యక్షులు రాజేశ్వర్ రెడ్డి. అధికార పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి గ్రామాలు అభివృద్ధి చేసుకుందామని అన్నారు. శుక్రవారం సారంగాపూర్ మండల కేంద్రంలో సర్పంచ్ అభ్యర్థి కునేరు భూమన్న, కౌట్ల(బి) అభ్యర్థి కారం దిలీప్,జామ్ లో అభ్యర్థి ప్రియాంక నవీన్ రెడ్డి లు తరపున గ్రామాల్లో గడపగడపకు వెళ్తూ బ్యాలెట్ నమునాను చూపిస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు వివరిస్తూ కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కాంగ్రెస్‌తోనే పల్లె ప్రగతి సాధ్యమ వుతుందని గ్రామాల్లో మౌలిక సదుపా యాలతో పాటు మరింత అభివృద్ధి జరగా లంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తున్నామన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా ప్రజలకు సన్న బియ్యం అందిస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. టిఆర్ఎస్ హయంలో సారంగాపూర్ మండలంలో ఒక్క



డబుల్ బెడ్ రూమ్ కూడా ఇవ్వలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఇల్లు లేని పేదలకు ప్రతి గ్రామంలో ఇందిరమ్మ గృహాలను మంజూరు ఇవ్వడం జరిగింది అని అన్నారు. రేషన్ కార్డు లేని ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు ఇవ్వడం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బొల్లోజి నర్సయ్య, సారంగాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హాది, జిల్లామాజీ గ్రంథాలయ చైర్మన్ ఎర్రవోతు రాజేందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజ్ హమ్మద్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అల్లూరి కృష్ణవేణి, మాజీ సర్పంచ్ పోతిరెడ్డి సుజాత నర్సారెడ్డి , మాజీ ఎంపిటిసి పద్మ వీరయ్య, అడెల్లి సర్పంచ్ అభ్యర్థి దండు సాయన్న నాయకులు కొట్టే శేఖర్, గాజుల రవికుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బిజెపి లు ప్రజా సమ స్యల పరిష్కారంలో విఫలం





**మావల, డిసెంబర్ 12, (ప్రజా జ్యోతి):** హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక సమస్యల పరిష్కారంలో బీజేపీ ప్రజా ప్ర తినిధులు పూర్తిగా విఫలమ య్యారని, బీ.ఆర్.ఎస్ బలప రిచిన అభ్యర్థులను గ్రామా పం చాయితి ఎన్నికల్లో గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని మాజీ మంత్రి, బీ.ఆర్.ఎస్ జి ల్లా అధ్యక్షులు జోగురామన్న అన్నారు. గ్రామా పంచాయితి ఎన్నికల ప్రచారంలో భాగంగా, మావల మండల కేంద్రాల్లో ని ర్వహించిన కార్యక్రమాల్లో ఆ యన పాల్గొన్నారు. అదేవిధం గా మవల మండల కేంద్రంలో బీ.ఆర్.ఎస్ బలపరిచిన అభ్య ర్థి ఎర. సుదీర్ ను గెలిపించా లని కోరుతూ ఇంటింటి ప్రచా రం నిర్వహించారు. ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞ ప్తి చేశారు. సర్పంచులుగా గెలి పిస్తే చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాల తీరును వివరిం చారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జోగురామన్న మాట్లా డుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పా లనలో ప్రజలు తీవ్ర ఇబ్బందు లు పడుతున్నారని, ఇచ్చిన హామీలను అమలు చేయకుం డా ప్రభుత్వం కాలయాపన చే స్తోందన్నారు. స్థానికంగా నెల కొన్న సమస్యలపై బీజేపీ ఎం పీ, ఎమ్మెల్యేలు పట్టనట్లు వ్య వహరిస్తున్నారని ఆక్షేపించా రు.బిఆర్ఏసఅదిలాబాద్ రూరల్ మండలం మావాల లో ప్రచారం హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక సమస్యల పరిష్కారంలో బీజేపీ ప్రజా ప్రతినిధులు పూర్తిగా విఫలమయ్యారని, బీ.ఆర్.ఎస్ బలపరిచిన అభ్యర్థులను గ్రామా పంచాయితి ఎన్నికల్లో గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని మాజీ మంత్రి, బీ.ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షులు జోగురామన్న అన్నారు. గ్రామా పంచాయితి ఎన్నికల ప్రచారంలో భాగంగా, మావల మండల కేంద్రాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. అదేవిధంగా మవల మండల కేంద్రంలో బీ.ఆర్.ఎస్ బలపరిచిన అభ్యర్థి ఎర సుదీర్ ను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. సర్పంచులుగా గెలిపిస్తే చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాల తీరును వివరించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి జోగురామన్న మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందన్నారు. స్థానికంగా నెలకొన్న సమస్య లపై బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యేలు పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆక్షేపించారు. బిఆర్ ఎస్ నేత బలపరిచిన అభ్యర్థులు గెలి స్తే నే గ్రామాలూ అభివృద్ధి పథం లో నడుస్తాయని స్పష్టం చేశాశరు. కార్యక్రమంలో నాయ కులు పాల్గొన్నారు. %ఎతీం% బలపరిచిన అభ్యర్థులు గెలిస్తే నే గ్రామాలూ అభివృద్ధి పథం లో నడుస్తాయని స్పష్టం చేశా రు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

# వరుసగా తల్లి కొడుకు భార్యాభర్తలను వరించిన సర్పంచ్ పదవి

**ఖానాపూర్ డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి):** ఖానాపూర్ మండలంలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో వరుసగా తల్లి కొడుకులను భార్యాభర్తలను సర్పంచ్ పదవి వివరించింది సత్తనపల్లి గ్రామంలో గడచిన సర్పంచ్ పదవిలో సిర్ల లక్ష్మి బీసీ మహిళగా గెలుపొందగా ప్రస్తుతం జరిగిన ఎన్నికలు తాజా మాజీ సర్పంచ్ కుమారుడు సిర్ల విజయ్ ఆనంద్ సమీప అభ్యర్థులపై 153 ఓట్ల మెజార్టీతో గెలుపొందగా మండలంలోని మరో గ్రామమైన బాదన కుర్తిలో తాజా మాజీ సర్పంచ్ పార్షపు శ్రీనివాస్ ఉండగా ప్రస్తుతం ఎన్నికల్లో బీసీ మహిళ రిజర్వేషన్ కాగా ఆయన సతీమణి పార్శపు రోహితను పోటీ చేయించగా 119 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు ఇలా వరుసగా తల్లి తనయులు భార్యాభర్తలు పోటీలో గెలవడం గమనార్హం అలాగే





మండలంలోని బావా పూర్( కె) గ్రామంలో తండ్రి గత 20 సంవత్సరాల క్రితం ఎస్సీ రిజర్వేషన్ లో మైస రాజారాం సర్పంచ్ గా గెలవగా ప్రస్తుతం అదే రిజర్వేషన్లో తనయుడు మైస రాజేష్ 46 ఓట్ల మెజారిటీతో గెలుపొంది ఇలా ఖానాపూర్ మండలంలో వినూత్న రీతిలో పదవులు పొందారు

# 6 గ్యారంటీలను మరిచిన కాం గ్రెస్ ప్రభుత్వం

**ఆరుగ్యారెంటీ లపై సీఎం మే లు కొలిపే మాలక్ష్యం**

**అమలు పరిచే వరకు పోరాటం కొనసాగిస్తాం**

**మాజీ మంత్రి జోగు రామన్న**

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 12,( ప్రజా జ్యోతి):** గత అసెంబ్లీ ఎన్నికల ముందు 6 గ్యారంటీలో పేరుతో ప్రజల ముందుకు వచ్చిన కాంగ్రెస్ ప్ర భుత్వం నేడు ఆ గ్యారెంటీల ను మరిచి ప్రజలకు మభ్య పె ట్టేందుకు ముందుకు వస్తోంద ని, ప్రజల ముందుకు వచ్చే కాం గ్రెస్ పార్టీ నేతలను ఆరు గ్యా రెంటీ లపై నిలదీయాలని మా జీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న పి లుపు నిచ్చారు. ఆరు గ్యారెం టీలపై ఉదయం 6 గంటలకే సంతకం చేస్తానన్నారు. ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేల్కొ నేలా ఉదయం 6 గంటలకే మా జీమంత్రి జోగు రామన్న డప్పు చాటించి ఆరు పథకాల పై దం డోరా వేస్తూ ప్రచారంలో నిలదీ శారు. శుక్రవారం జైనథ్ మండ లంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నా రు. గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా జైనథ్ మండలంలో మాజీ మంత్రి జో గు రామన్న తన ప్రచారాన్ని ముమ్మరంగా కొనసాగించారు. అభ్యర్థి లక్ష్మి,గణేష్ యాదవ్ ను మహిళా బస్సు గుర్తుకు ఓ టు వేసి గెలిపించాలని కోరా రు. జైనథ్ లక్ష్మీనారాయణ స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారా న్ని ప్రారంభించారు. ఇంజనీ రింగ్ కాలేజ్, బిఎస్సి అగ్రికల్చ ర్ కాలేజ్, సీసీఐ పరిశ్రమతో పాటు, రైతు సమస్యలపై ఆది లాబాద్ వచ్చిన సీఎం రేవంత్ రెడ్డితో ఎమ్మెల్యే పాయల శంక ర్ ప్రస్తావించకపోవడం జిల్లా అభివృద్ధిని అడ్డుకోవడమే అ వుతుందన్నారు. స్వలాభాల కోసం కాకుండా జిల్లా అభివృద్ధి కోసం ఎమ్మెల్యే పాటుపడాలని జోగు రామన్న హెచ్చరించారు ఆరు గ్యారెంటీ లపై నిలదీయా ల్సింది పోయి అదే సీఎంను పా





గడ్తలతో ముంచేయడం స్వ లాభం కోసమేనా అని నిలదీ శారు. గ్రామపంచాయతీ ఎన్ని కలలో ప్రజలు కాంగ్రెస్ కు తగి న గుణపాఠం చెబుతూ బి ఆర్ ఎస్ పార్టీని గెలిపించుకోవడం జరుగుతుందన్నారు. అధికార పార్టీ తోనే అభివృద్ధి పనులు అమలవు తాయంటూ ఓటర్ల ను మభ్యపెడుతున్న కాంగ్రెస్, బిజెపి నాయకులను బి ఆర్ ఎ స్ పార్టీ ఒంటరి పోరాటంతోనే నేడు సోయా, పత్తి, కందుల కొను గోళ్ళను జరిపేలా రాష్ట్రం లో తగిన బుద్ధి చెప్పామన్నా రు. కుల, మతాల కతీతం గా గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన బతుకమ్మ చీరాలను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నిక లు ఉన్నప్పుడే తెలంగాణ ఆ త్మగౌరవం దెబ్బతీయటమే అవుతుందన్నారు ప్రజలకు రావాల్సిన సంక్షేమ పథకాలను చేరవేర్చే వరకు కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాలపై బిఆర్ఎస్ ప్రభు త్వం పోరాడుతునే ఉంటుంద న్నారు.

## నిర్మల్ లో నవోదయ పరీక్ష ఏర్పాటు పూర్తి

**నిర్మల్, డిసెంబర్ 12 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లాలో శనివారం జరగనున్న నవోదయ పరీక్షకు ఏర్పాట్లు పూర్తయినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న తెలిపారు. ఈ పరీక్ష ఉదయం ఉదయం 11:30 నుండి పగలు 1.30 వరకు జరుగుతున్నదని పేర్కొన్నారు. విద్యార్థులు పరీక్ష కేంద్రానికి ఒక గంట ముందుగానే చేరుకోవాలని ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించేది లేదని స్పష్టం చేశారు .ప్రతి విద్యార్థి హాల్ టికెట్ తో పాటు ఆధార్ కార్డును వెంట ఉంచుకోవాలని సూచించారు. ఈ పరీక్షకు నిర్మల్ జిల్లాలో 1552 మంది విద్యార్థులు హాజరగుతున్నట్లు వెల్లడించారు. బైంసా ప్రాంత విద్యార్థులకు బైంసాలోని ఆల్ ఫోర్స్ ,వేదం, వాసవి పాఠశాలలు పరీక్ష కేంద్రాలుగా కలవని ,నిర్మల్ ప్రాంత విద్యార్థులకు నిర్మల్ లోని సెయింట్ థామస్ హై స్కూల్, విజయ హై స్కూల్లో పరీక్ష కేంద్రాలుగా కలవని ,ఖానాపూర్ ప్రాంత విద్యార్థులకు నిర్మల్ దివ్య నగర్ లోని వాసవి హై స్కూల్ పరీక్ష కేంద్రంగా కలదని తెలియజేశారు .24 మంది విద్యార్థులకు చొప్పున కేటాయించినట్లు పేర్కొన్నారు. ప్రతి పరీక్ష కేంద్రానికి చీఫ్ సూపరిండెంట్ తో పాటు కాగజ్ నగర్ లోని నవోదయ విద్యాలయానికి చెందిన లెక్చరర్లు సెంటర్ లేబర్ అబ్జర్వర్లుగా నియమించబడ్డారని చెప్పారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు లో ఉంటుందని ,జిరాక్స్ సెంటర్లు మూసివేయబడి ఉంటాయని వెల్లడించారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద మెడికల్ సిబ్బందితోపాటు, పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు .శుక్రవారం పరీక్ష కేంద్రాలను నిర్మల్ జిల్లా ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ మూడారపు పరమేశ్వర్ సందర్శించి, ఏర్పాట్లను పర్యవేక్షించారు .ఇన్విజిలేటర్లకు సూచనలు అందజేశారు.



## ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా పరిశీలకురాలు

**సారంగాపూర్,డిసెంబర్ 12, ప్రజా జ్యోతి:** నిర్మల్ జిల్లా గ్రామపంచాయతీ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ ఐషా మస్రత్ ఖానమ్ ఐఏఎస్ సారంగాపూర్ మండల కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యయ పరిశీలకుడు అధ్యక్షతన నిర్వహించబడిన సమావేశంలో మండలంలోని గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులతో ఆమె పాల్గొన్నారు. అనంతరం సారంగాపూర్‌లోని డిస్ట్రిబ్యూషన్ %ഠ% రిసెప్షన్ సెంటర్‌నీ వ్యవసాయ మార్కెట్ ను సందర్శించి, అక్కడి ఏర్పాట్లు, బ్యాలెట్ బాక్సుల లభ్యత వాటి పరిస్థితిని పరిశీలించారు. ధని గ్రామంలోని పోలింగ్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్శన సందర్భంగా మండల అధికారులు ఎంపీడీఓ లక్ష్మికంతరావ్, తహసీల్దార్ సంధ్యారాణి ఎంపిఓ అజీజ్ ఖాన్ హాజరయ్యారు. నిర్మల్ జిల్లాలోని మొత్తం 7 మండలాలలో, సారంగాపూర్ మండలం సహా, ఫేజ్%-××% గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ 14.12.2025 (ఆదివారం) న జరగనుంది.

## మస్కాపూర్ పోరులో మహిళా అభ్యర్థి దొనికెని లక్ష్మి గెలుపు

**మామకు, భర్తకు కలిసి వస్తున్న కాంగ్రెస్ పదవులు**



**ఖానాపూర్ డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి ):** ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ బిసి మహిళ రిజర్వేషన్ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొనికేని దయానంద్ సతీమణి లక్ష్మి అత్యంత క్లిష్ట పోరులో గురువారం వెలువడిన ఫలితాల్లో గెలుపొందారు అయితే 1994 లో మొట్టమొదటి ఎంపిటిసి ఎన్నికల్లో ప్రస్తుత సర్పంచ్ మామ స్వర్గీయ దోని కని నరసయ్య కాంగ్రెస్ పార్టీ గుర్తుపైగెలుపొందారు తదుపరి 2004లో స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలో రెండుసార్లు సరస్వతి కెనాల్ నీటి సంఘం చైర్మన్ గా తదుపరి టిసి మెంబర్గా సుదీర్ఘకాలం పనిచేసి 2013లో స్వర్గస్తులయ్యారు అనంతరం కాంగ్రెస్ పార్టీ విధేయులుగా పనిచేసిన ధర్మిల స్వర్గీయ ధోనికేని నరసయ్య కుమారుడు దొనీకెని దయానందుకు 2015నుంచి ఇప్పటివరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కొనసాగుతున్నారు తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సందర్భంలో మహిళా రిజర్వేషన్లు భార్యను సర్పంచ్ గా పోటీ చేయించి విజయం సాధించారు ఇలా కాంగ్రెస్ పార్టీ పదవి ఈ కుటుంబాన్ని వరుస్తూ వస్తుంది

## దిలావర్పూర్ సర్పంచును సన్మానించిన జామా మజీద్ సభ్యులు



**ఖానాపూర్ రూరల్ డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి):** ఖానాపూర్ ఏఎస్ స్కూల్ ల్లో ఎన్ఆర్ఐ అబ్బు బాయ్ సహాయ సహకారాలతో దిలావర్ పూర్ సర్పంచ్ గా గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లేష్ ఉప సర్పంచ్ లను ఖానాపూర్ జామా మస్జిద్ అధ్యక్షులు మొహమ్మద్ జహీర్ అహ్మద్ శాలువాతో సన్మానించారు ఇందులో దిలావర్పూర్ గ్రామానికి చెందిన కిషన్ రెడ్డి విద్యాసాగర్ గుగ్గిళ్ళ సంతోష్ గౌడ్ పలువురు జామా మజీద్ సభ్యులు పాల్గొన్నారు

# ధనుర్మాస వ్రతో త్సవ ఆహ్వాన పత్రిక ఎమ్మెల్యే బొజ్జు పటేల్చే ఆవిష్కరణ

**ఖానాపూర్ డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి):** భక్తులకు అత్యంత ఆరాధ్యమైన ధనుర్మాస మహోత్సవ ఆహ్వాన పత్రికను స్థానిక ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ చే శ్రీ గోదా కృష్ణ మందిరం విద్యానగర్ అర్చకులు వద్దిపర్తి వెంకట రమణాచారి ఆధ్వర్యంలో ఈనెల 16 నుండి జనవరి 14 వరకు జరిగే కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాన్ని శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు ప్రతినిత్యం నెల రోజులపాటు ఉదయం 5 గంటల నుండి శ్రీ గోదా ఆండాళ్ ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ఉదయం పూజలతో పాటు సాయంత్రం విష్ణు సహస్రనామ పారాయణం గోదా గోష్టి కార్యక్రమాలు జరుగుతాయన్నారు ధనుర్మాసంలో 30 రోజులపాటు పాశురాలు కార్యక్రమాలు జరుగుతుందని ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని ఆండాలు కృపకు పాత్రులు కావాలని ధనుర్మాసం ధనుర్మాసంలో జరిగే గోదారంగ నాధుల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని అర్చకులు వెంకటం ^మణాచార్యులు తెలిపారుధనుర్ మాసంలో జరుగు కైంకర్య సేవలకు అష్టోత్తర పుష్పాలంకరణ,ప్రసాద నివేదన కూడారై సామూహిక కృష్ణ పూజ పుష్పయాగము గోత్రనామాల



సంకల్పం గోదా రంగనాథ కళ్యాణం కార్యక్రమంలో పాల్గొనే వ్యక్తులు అర్చకులను సంప్రదించి కంకర్యలను సమర్పించి గోదా రంగనాథుల కృపకు పాత్రులు కావాలని ఈ సందర్భంగా కోరారు కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు ఆలయ సభ్యులు కొత్తపల్లి సురేష్ కుమార్ తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ లు రాజుర సత్యం కావలి సంతోష్ మండల పట్టణ పార్టీ అధ్యక్షులు దొనికేని దయానంద్ నిమ్మల రమేష్ ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం జంగిలి శంకర్ బాలసంకుల రాజేందర్ తర్లపాడు సర్పంచ్ సచిన్ శెట్టి శ్యాంసుందర్ శ్రీపాద శేషాద్రి మైనారిటీనాయకులు జహీర్ ఖాన్ నయీమ్ షౌకత్ పాషా దాత్రుక రాము తదితరులు పాల్గొన్నారు



## ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలి

**నూతన సర్పంచులకు బి ఆర్ఎస్ అసెంబ్లీ ఇంచార్జ్ జాన్సన్ నాయక్ హితవు**

**ఖానాపూర్ డిసెంబర్ 12( ప్రజా జ్యోతి):** ఖానాపూర్ నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు సర్పంచ్ గా గెలిచిన సందర్భంగా ఖానాపూర్ టిఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఇంచార్జ్ జాన్సన్ నాయక్ సన్మానం చేసి ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని కోరారు ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ కార్యకర్తలు నూతన సర్పంచులు పాల్గొన్నారు

## రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్, డిసెంబర్ 12 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు అంతా సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మరోసారి పిఓ లకు తమ ఎన్నికల విధులపై కీలక సమాచారం అందించారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రానికి సమయానికి చేరుకోవడంతో మొదలుకొని, ఎన్నికల సామాగ్రి స్వీకరణ, పోలింగ్ కేంద్రాలకు చేరుకోనుట, పోలింగ్ నిర్వహణ, ఓట్ల లెక్కింపు, ఉప సర్పంచ్ ఎన్నిక, తదితర అంశాలపై అధికారులతో మాట్లాడారు. వారికి కీలక సూచనలు చేశారు. మొదటి విడత ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా పూర్తయిందని, అధికారులందరూ అదే స్ఫూర్తితో పనిచేసి రెండో విడత ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని అన్నారు. నిర్మల్ (గ్రామీణం), సారంగాపూర్, సోన్, దిలావర్పూర్, నర్సాపూర్ (జి), కుంటాల, లోకేశ్వరం ఆరు మండలాల్లో రెండో దశ ఎన్నికల నిర్వహణకు అంతా సిద్ధం చేసినట్లు చెప్పారు. ఆన్ లైన్ విధానంలో మండలాల నుంచి ఈ సమావేశంలో పాల్గొన్న తహసిల్దార్లు, ఎంపీడీవోలు, జోనల్ ఆఫీసర్ల ను మండలాల వారిగా ఎన్నికల ఏర్పాట్ల గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, డిపిఓ శ్రీనివాస్, డీఈవో భోజన్న, జడ్పీ సిఈఓ శంకర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

**కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ అ సెంబ్లీ నియోజ కవర్గం ఇంచార్జీ కంది శ్రీనివాస రెడ్డి**

**సర్పంచ్ అభ్యర్థులకు మద్దతు గా కంది శ్రీనివాస రెడ్డి ప్రచారం**

**భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి కచ్ కంటి, మామిడిగూడ, పి ప్పల్ దరి, గిమ్మలో ప్రచారం**





**ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 12, ప్రజా జ్యోతి :** ఆదిలాబాద్ జిల్లాలోని గ్రామ పంచాయితీలు అభివృద్ధి చెం దాలంటే అధికారంలో ఉన్న కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకోవా లని, ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ కంది శ్రీనివాస రెడ్డి పిలుపు నిచ్చారు. శుక్రవా రం ఆయన కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఆదిలాబాద్ రూరల్ మం డలం మండలంలో పర్యటిం చారు, మండలంలోని కచ్ కం టి ,మామిడిగూడ ,పిప్పల్ దరి భోరజ్ మండలం గిమ్మ గ్రామ పంచాయితీల సర్పంచ్ అభ్య ర్థులకు మద్దతుగా ప్రచారం ని ర్వహించారు. కచ్ కంటిలో కు ర నర్సింగ్,మామిడిగూడ లో కినక రేణుక, పిప్పల్ దరి లో కుమ్ర లక్ష్మీబాయి, గిమ్మలో ముత్యాల నిఖిలేష్ లను గెలి పించాలని ఓటర్లను కోరారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి , జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అం డ దండలతో గ్రామాలన్ని అభి వృద్ధి చేసుకుందామన్నారు. అన్ని గ్రామపంచాయితీలలో కాంగ్రెస్ బలపరచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించు కోవా లని, అందరి విజయం కోసం కృషి చేయాలని కోరారు. ఎప్పుడు ఎలాంటి అవసరమొచ్చినా తాను అండగా ఉంటానని అందరం కలిసి గ్రామాల సమస్యలను పరిష్కరించుకొని అభివృద్ధి దిశగా పయనింప చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో గిమ్మ సంతోష్ రావు, ఇంచార్జీలు ఎల్టి భోజారెడ్డి,బండి దేవిదాస్ చారి, సుధాకర్ గౌడ్ ,గుడిపల్లినగేష్,రాజలింగన్న నాయకులు రఫీఖ్, ప్రశాంత్, చందు తదితరులు పాల్గొన్నారు.





# సోషల్ మీడియా లో రెచ్చగొట్టే లా పోస్ట్ చేసిన వ్యక్తి అరెస్ట్

**ఆదిలాబాద్, బ్యూరో, డిసెంబ ర్ 12, (ప్రజా జ్యోతి):** రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా శుక్రవా రం బేల మండలంలోని సిర్స న్న గ్రామంలోని సందీప్ రెడ్డి, అనే వ్యక్తి సోషల్ మీడియా నందు ప్రజలను రెచ్చగొట్టేలా పోస్ట్ పెట్టిన కారణంగా అరెస్టు చేసి కేసు నమోదు చేయడం జరిగిందని బేల ఎస్సై ఎల్ ప్రవీణ్ తెలిపారు. ప్రజలను రె చ్చగొట్టి శాంతి భద్రతలకు విగా థం కలిగించే ప్రవర్తించిన ఎంత టి వారినైనా ఉపేక్షించేది లేదని వారిపై చర్యలు తప్పవనిహెచ్చ రించారు. బేల మండలం నం దు 67 ఐ టి యాక్ట్ తో బేల పో లీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగింది అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల సం దర్భంగా సైలెన్స్ పీరియడ్ ప్రా రంభమైందని ఎలాంటి ప్రచా రాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చే యకూడదని తెలిపారు.



# అభివృద్ధి జరగాలంటే అధికార పార్టీతోనే సాధ్యం

**పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థుల పక్షాన బోరంచు శ్రీకాంత్ రెడ్డి ప్రచారం లో**

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 13, (ప్రజా జ్యోతి):** గ్రామపంచాయితీ సర్పంచ్ ఎ న్నికల ప్రచారంలో భాగంగా తె లంగాణ కిసాన్ కాంగ్రెస్ రా ష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీ కాంత్ రెడ్డి మావల పంచా యి తీ పరిధిలో ప్రచారం చేప ట్టా రు. నేడు మావల లో అధికశార పార్టీ బలపర్చిన మావల గ్రా మపంచాయితీ సర్పంచ్ అభ్య ర్థి ధర్మపురి చంద్రశేఖర్ కు మద్దతుగా ఇంటింటికీ తిరు గుతూ ఫుట్ బాల్ గుర్తుకు ఓ టువేసి గెలిపించాలని కోరారు. అధికార పార్టీ బలపర్చిన అ భ్యర్థులను గెలిపిస్తేనే అభి వృ ద్ధి సాధ్యమవుతుందని గుర్తు చేశారు. రెండవ విడతలో జర గనున్న పంచాయితీ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా , ఆదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలపర్చి న అభ్యర్థులను భారీ మెజారి టీతో గెలిపించాలని కోరారు.



కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసి నల్ల వనిత , మోసిన్ , ఆరే గంగన్న, కలగట్టు గంగన్న, మాజీ వైస్ ఎంపిపి అట్ల గోవర్ధన్ రెడ్డి, రహీం ఖాన్, రెండ్ల రాజన్న, రావుల ప్రవీణ్, దొగ్గలి ప్రవీణ్, కొత్తపల్లి అడెల్లు, దోసిలి సంతోష్ తదితరులు ఉన్నారు.





# అమ్మవారి ఆలయ వార్షికోత్సవ ఆహ్వానం

**నిర్మల్, డిసెంబర్ 12 (ప్రజాజ్యోతి):** నిర్మల్ పట్టణంలోని బంగల్ పేట్ మహాలక్ష్మి అమ్మవారి ఆలయం వార్షికోత్సవ కార్యక్రమానికి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డిని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ శ్రీకాంత్,బీజేపీ పట్టణ అధ్యక్షులు సుంకరి సాయి,మాజీ కౌన్సిలర్ పప్పి, ప్రధాన కార్యదర్శి గిల్లీ,విజయ్ జిల్లా కాన్సిల్ మెంబర్ నరేష్, భూపతి రెడ్డి,నరేష్ సన్నీ నాయకులు జింక సూరి, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# విపత్తులపై అప్రమత్తతే జీవరక్షణ

**అధికార యంత్రాంగం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలి**

**కేంద్ర విపత్తు నిర్వహణ అధికారి**



**నిర్మల్, డిసెంబర్ 12 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు ప్రకృతి విపత్తులు, పరిశ్రమల్లో ప్రమాదాలు వంటి పరిస్థితులకు ఏ క్షణమైనా స్పందించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉండాలని కేంద్ర విపత్తు నిర్వహణ అధికారులు సూచించారు. విపత్తు నిర్వహణ విభాగం ఆధ్వర్యంలో శు క్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర అధికారులు మాట్లాడుతూ, వర్షాలు, వరదలు, అగ్ని ప్రమాదాలు, భూకంపాలు వంటి విపత్తులు సంభవించినప్పుడు ప్రాణనష్టం తగ్గించేందుకు విపత్తు దళాలు అత్యంత వేగంగా చర్యలు ప్రారంభించాల్సిన అవసరం ఉందన్నారు. శిక్షణ కేంద్రాల్లో నిరంతరం పాల్గొని ప్రతిసమస్యను ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ప్రకృతి విపత్తుల సమయంలో సమాచార మార్పిడి అత్యంత కీలకం అని పేర్కొంటూ, వాతావరణ శాఖ హెచ్చరికలు వచ్చిన వెంటనే ప్రమాద ప్రాంతాల ప్రజలను ముందుగా అప్రమత్తం చేసి, అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులు ఆదేశించారు. విపత్తుల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు అవసరమైతే హెలికాప్టర్ సేవలను వినియోగించేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. బాధితులకు అవసరమైన మందులు, ఆహారం, అత్యవసర సేవలు నిరంతరం అందుబాటులో ఉండేలా సిద్ధం చేయాలని అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, అగ్నిమాపక అధికారి ప్రభాకర్ తో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

